మురిసిన మువ్వన్నెల జెండా

ఘనంగా గణతంత్ర వేడుకలు


ఎన్ఎస్‌టీఎల్‌లో జరిగిన గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న డైరెక్టర్ అబ్రహం వర్గీస్


ఎన్ఎస్‌టీఎల్‌లో డైరెక్టర్ జనరల్ కార్యాలయంలో వేడుకల్లో పాల్గొన్న డైరెక్టర్ జనరల్ హర ప్రసాద్


సింహాచలం రైల్వే స్టేషన్‌లో జెండా ఆవిష్కరిస్తున్న చీఫ్ ఇన్‌స్పెక్టర్ వెంకటరావు


గోపాలపట్నం బీఆర్‌టీఎస్ రహదారిలో జాతీయ జెండాను ఊరేగిస్తున్న విద్యార్థులు


మల్కాపురం వద్ద ఏర్పాటు చేసిన వంద అడుగుల జాతీయ జెండా


జాతీయ పతాకావిష్కరణ చేస్తున్న అగ్నికుల క్షత్రియ సంఘం సభ్యులు


గోపాలపట్నం హైస్కూల్‌లో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే గణబాబు


నరవ ఇంజినీరింగ్ కళాశాలలో గాంధీజీ, అంబేడ్కర్ చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్


మల్కాపురంలో గాంధీకి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ లక్ష్మణరావు,భోగవల్లి నాగభూషణం


షిప్‌యార్డ్ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందిస్తున్న ఉన్నతాధికారులు


కోరమాండల్ వద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

గోపాలపట్నం: గణతంత్ర వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్‌టీఎల్‌లో డైరెక్టర్ అబ్రహం వర్గీస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. సీఆర్‌పీఎఫ్ జవాన్ల కవాతును తిలకించారు. రామ్‌నాథ్ సెకెండ్రీ స్కూల్ విద్యార్థులు ఆలపించిన దేశ భక్తి గీతాలు అలరించాయి.

- ఎన్ఎస్‌టీఎల్ డైరెక్టర్ జనరల్ కార్యాలయంలో డైరెక్టర్ జనరల్ (నేవల్ సిస్టమ్స్, మెటీరియల్స్) ఆర్‌వీ హరిప్రసాద్ జాతీయ జెండా ఆవిష్కరించారు.
- సింహాచలం రైల్వే స్టేషన్‌లో చీఫ్ టికెట్ ఇన్‌స్పెక్టర్ వెంకటరావు జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ రవి, టికెట్ కలెక్టర్ ఎం.శ్రీదేవి పాల్గొన్నారు.
- గోపాలపట్నంలో 75 అగుడుల జాతీయ జెండాను ఊరేగించారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ గణబాబు పాల్గొన్నారు. తొలుత గోపాలపట్నం హైస్కూల్‌లో జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
- నరవ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ జీవీ ప్రదీప్‌వర్మ జాతీయ జెండాను ఎగురవేశారు.

వాడవాడలా వేడుకలు

మల్కాపురం: గణతంత్ర వేడుకలు పారిశ్రామిక ప్రాంతంలో ఆదివారం ఘనంగా జరిగాయి. మల్కాపురం మెయిన్‌రోడ్డు వద్ద స్థానిక యువత వంద అడుగుల జాతీయ జెండాతో తమ దేశ భక్తిని చాటుకున్నారు. ములగాడ హౌసింగ్‌కాలనీ వద్ద జరిగిన జెండా వందన కార్యక్రమంలో పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు పాల్గొన్నారు. నగరాలవీధిలో ఐఎన్‌టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి భోగవల్లి నాగభూషణం ఆధ్వర్యంలో జరిగిన జెండా వందన కార్యక్రమంలో 62వ వార్డు కార్పొరేటర్ బల్లా లక్ష్మణరావు, తాతబాబు పాల్గొన్నారు. నక్కవానిపాలెంలో విశాఖ ఇండస్ట్రియల్ ఏరియా లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు దేవర అప్పలరాజుయాదవ్ జెండా ఎగురవేశారు. ములగాడ తహసీల్దార్ కార్యలయం వద్ద జరిగిన జెండా వందన కార్యక్రమంలో పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు, తహసీల్దార్ భుజంగరావు,ఆర్ఐ దివ్య తదితరులు పాల్గొన్నారు.

డీసీసీబీలో..

విశాఖ విద్య: రైతులు అభివృద్ధికి సహకార బ్యాంకులు, సొసైటీలు చేయూత అందించాలని డీసీసీబీ సీఈవో డీవీఎస్ వర్మ అన్నారు. మర్రిపాలెంలోని డీసీసీబీ కేంద్ర కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. చదువుల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. జీఎంలు అన్నపూర్ణ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అందరికీ సంక్షేమ ఫలాలు అందాలి

సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందినప్పుడే సమసమాజం సాకారమవుతుందని డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ అన్నారు. జీవీఎంసీ 52వ వార్డు మర్రిపాలెం వుడా లే అవుట్ గ్రీన్ బెల్ట్ వాకర్స్ పార్క్‌లో హెల్తీ వాకర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సమానహక్కుల కోసం పోరాడాలన్నారు. కార్యక్రమంలో హెల్తీ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగేశ్వరరావు, లక్ష్మణరావు, సభ్యులు పాల్గొన్నారు.

- మర్రిపాలెం వుడా లే అవుట్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి సురేష్, కనకారావు, అరుణశ్రీ, వినాయక ఆలయ కమిటీ సభ్యులు డాక్టర్ శిరీష, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.
- ఈస్ట్రన్ నేవల్ డాక్ యార్డ్ కేటీబీ అసోసియేషన్ కార్యాలయం వద్ద గౌరవ అధ్యక్షుడు గంట్ల శీను బాబు, అధ్యక్షుడు బత్తుల చిరంజీవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.
- 90వ వార్డు సీతారామరాజు నగర్ కాలనీ పార్కులో వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ పతాకావిష్కరణ చేశారు. కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు. కాకానినగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ బొమ్మిడి రమణ, కాలనీ అధ్యక్షుడు జగన్మోహన్ రావు పాల్గొన్నారు.

సింధియా: జీవీఎంసీ 40వ వార్డు పరిధి ఏకేసీకాలనీలో రాంజీ భీమ్ రావ్ ఎస్సీ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘ ప్రెసిడెంట్ దేబార్కి కృష్ణ, ప్రధాన కార్యదర్శి పెంట్ల బాలకృష్ణ, సంఘ సభ్యులు గణేష్, నాగరాజు పాల్గొన్నారు.

- జీవీఎంసీ 62వ వార్డు పరిధి త్రినాథపురంలో సాయిబాబా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో, గుడివాడఅప్పన్నకాలనీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు.
- హిందూస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ కల్ప్ గ్రౌండ్‌లో సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ హేమంత్ ఖత్రి జాతీయ పతాకావిష్కరణ చేశారు. వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన ఉద్యోగులకు చైర్మన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందించారు.
- జీవీఎంసీ 63వ వార్డు పరిధి క్రాంతినగర్‌లో గ్రామ అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ సైనికుడు కొసిరెడ్డి అప్పారావు, సంఘ గౌరవాధ్యక్షుడు ఎం. జగ్గునాయుడు పాల్గొన్నారు.
- నౌసేనబాగ్ కేంద్రీయ విద్యాలయం-1లో ప్రిన్సిపాల్ సుధీర్‌కుమార్ మైంగి ఆధ్వర్యంలో చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ సుధీర్‌కుమార్ మైంగి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.
- విశాఖ జిల్లా అగ్నికుల క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో సింధియాన్యూకాలనీలోని నిర్వహించిన కార్యక్రమంలో ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ తెప్పల వెంకటరమణ జాతీయ పతాకావిష్కరణ చేశారు. సుమారు 300 మంది పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు.రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అంగ దుర్గాప్రశాంతి, శీరం ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌పీసీఎల్.. కోరమాండల్ సంస్థల్లో..

మల్కాపురం : పలు పరిశ్రమల్లో ఆదివారం గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. హెచ్‌పీసీఎల్ (విశాఖ రిఫైనరీ)పరిపాలన భవనం వద్ద సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ)ఆర్.రామకృష్ణన్ జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన వారిని ఆయన అభినందించారు. పరిశ్రమ ఉత్పత్తిలో ఉత్తమ సేవలు అందిస్తున్న కార్మికులను ఆయన గౌవరవించి,సర్టిఫికెట్‌లు అందించారు. కార్యక్రమంలో సంస్థ హెచ్‌ఆర్ (హెడ్)జి.కిరణ్‌కుమార్ పాల్గొన్నారు. కోరమాండల్ ఫెర్టిలైజర్స్ వైస్ ప్రెసిడెంట్ జ్ఞాన సుందరం జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం మేళా నిర్వహించారు. కోరమాండల్ సంస్థలో లభించే యూరియా ఉత్పత్తులను ప్రదర్శించారు. వ్యవసాయానికి సంబంధించిన శకటం, సంస్థ సీఎస్‌ఆర్ శకటాలు ఆకట్టుకున్నాయి. వివిధ క్రీడల్లో ప్రతిభ చూపిన వారిని అభినందించారు. సంస్థ అభివృద్ధికి సేవలు అందిస్తున్న కార్మికులను సత్కరించారు. కార్యక్రమంలో హెచ్‌ఆర్ (హెడ్) రెడ్డిపల్లి శ్రీనివాసరావు, డీజీఎం హెచ్‌ఆర్ పిల్లా నారాయణపాత్రుడు, ముఖ్య భద్రత అధికారి శ్రీకాంత్ పాల్గొన్నారు.


జాతీయ జెండాకు వందనం సమర్పిస్తున్న గోపాలపట్నం తహసీల్దార్ సీహెచ్‌వీ ప్రసాద్


జాతీయపతాకానికి గౌరవ వందనం చేస్తున్న డీసీసీబీ సీఈవో వర్మ


90వ వార్డు కాకానినగర్ వేడుకలు..


హెచ్‌పీసీఎల్ వద్ద సీఐఎస్ఎఫ్ వారి గౌరవ వందన స్వీకరిస్తున్న ఈడీ రమాకృష్ణన్


విభిన్న వేషధారణల్లో కేంద్రీయ విద్యాలయం-1 విద్యార్థులు


మర్రిపాలెం వుడా లే అవుట్ కాలనీలో...


బాపూజీ కళావేదిక వద్ద...


మర్రిపాలెం వాకర్స్ పార్కులో పతాకావిష్కరణ చేస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీధర్


అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ నాగేశ్వరరావు, నాయకులు


గాంధీజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ లక్ష్మణరావు

సేవా కార్యక్రమాలతోనే గుర్తింపు


రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్ ఇస్తున్న మళ్ల విజయప్రసాద్ దంపతులు


కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి

మల్కాపురం : సేవా కార్యక్రమాల ద్వారా మంచి గుర్తింపు వస్తుందని వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మళ్ల విజయప్రసాద్ అన్నారు. 60వ వార్డు కార్పొరేటర్, పీవీఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధి డాక్టర్ పీవీ సురేష్ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే సందర్భంగా మెగా రక్తదానం శిబిరం నిర్వహించారు. వార్డులోని గుల్లలపాలెం, వాకింగ్ పార్కు వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి అతిథిగా మళ్ల విజయప్రసాద్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 ఏళ్ల నుంచి పీవీ సురేష్ తన ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండడం అభినందనీయమన్నారు. రక్తదానం చేసిన పలువురు యువతకు ఆయన సర్టిఫికెట్లను అందజేశారు. నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తదితరులు ఈ కార్యక్రమంలో వేర్వేరుగా పాల్గొని రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లను అందజేశారు. మొత్తం 678 యూనిట్ల రక్తం సేకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు అనిల్‌కుమార్, నాయకులు అంగ దుర్గా ప్రశాంతి, పుర్రె సురేష్‌యాదవ్, పూండి మల్లేశ్వరరావు, కార్పొరేటర్లు గుండపు నాగేశ్వరరావు, బల్లా లక్ష్మణరావు, కొణతాల సుధ, మాజీ కార్పొరేటర్ గల్లా శ్రీను పాల్గొన్నారు.

క్లుప్తంగా

రసవత్తరంగా బ్యాడ్మింటన్ పోటీలు


కార్యక్రమంలో పాల్గొన్న క్రీడాకారులు

మల్కాపురం: జీవీఎంసీ 60వ వార్డు గుల్లలపాలెం వాకింగ్ పార్కులో ఇండస్ట్రియల్ జోన్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలు రసవత్తరంగా సాగాయి. పారిశ్రామిక ప్రాంత నలుమూల నుంచి పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు. వివిధ కేటగిరిల్లో నిర్వహించిన పోటీల్లో విన్నర్స్‌గా తేజ,నూకరాజు నిలిచారు.రన్నర్స్‌గా అప్పారావు,గోపి నిలిచారు.విజేతలకు అతిథులు శ్రీనివాస్,నవీన్ తదితరులు బహుమతులు అందించారు.

ఐక్యతకు నిదర్శనం యాదవులు


సమావేశంలో పాల్గొన్న శ్రీకృష్ణ యాదవ సంక్షేమ సంఘ ప్రతినిధులు

మల్కాపురం: విశాఖ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని శ్రీకృష్ణ యాదవ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఆదివారం సమావేశమయ్యారు. సంఘం నాయకులు మాట్లాడుతూ యాదవులు అంటే ఐక్యతకు చిహ్నంగా ఉండాలన్నారు. కులంలో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు నగదు సాయం చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని తీర్మానించారు. కార్యక్రమంలో శ్రీకృష్ణ యాదవ సంక్షేమ సంఘం ప్రతినిధులు,సభ్యులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన


ప్రచారం చేస్తున్న క్లబ్ సభ్యులు

గాజువాక: విశ్వమానవ సంక్షేమ సంఘం, వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలు, సిగ్నళ్లపై ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాతగాజువాక జంక్షన్‌లో ప్లకార్డులతో ప్రచారం చేశారు. రెడ్‌సిగ్నల్ ఉన్నప్పుడు రోడ్డు దాటవద్దని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, హెల్మెట్లు ధరించాలని, ద్విచక్ర వాహనాలపై ముగ్గురు, నలుగురు వ్యక్తులు ఒకేసారి ప్రయాణించవద్దని సూచించారు. కార్యక్రమంలో సంఘాల ప్రతినిధులు మస్తాన్‌రావు, పి.సతీష్, బి.అప్పారావు, స్వర్ణలత పాల్గొన్నారు.

శభాష్.. పోలీస్


ఉద్యోగి మల్లేశ్వరరావును కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న పోలీసులు

ఉక్కునగరం: ఆర్థిక బాధలు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుంటానిని కుటుంబ సభ్యులకు చెప్పిన వ్యక్తిని స్టీల్‌ప్లాంట్ పోలీసులు అరగంటలో వెతికి పట్టుకున్నారు. వివరాలు.. స్టీల్‌ప్లాంట్ బ్లాస్ట్‌ఫర్నేస్-3 కేస్ట్ హౌస్‌లో సీనియర్ టెక్నీషియన్‌గా పని చేస్తున్న కె. మల్లేశ్వరరావు (41) కుటుంబంతో ఉక్కునగరం సెక్టార్-9లో నివసిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. శనివారం ఉదయం షిఫ్ట్‌కు వెళ్లిన మల్లేశ్వరావు సాయంత్రం ఇంటికి రాలేదు. ఇంట్లో వాళ్లు ఫోన్ చేయగా తాను ఆత్మహత్య చేసుకుంటానని చెప్పి ఫోన్ ఆపేశారు. దీంతో వారు స్టీల్‌ప్లాంట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ కేశవరావు అతన్ని పట్టుకునేందుకు వెంటనే బృందాన్ని ఏర్పాటు చేశారు. హెడ్ కానిస్టేబుల్ ఎం. అప్పలరాజు, కానిస్టేబుళ్లు మదీనా, రమేష్ టెక్నాలజీను ఉపయోగించి అతన్ని పట్టుకున్నారు. అనంతరం మల్లేశ్వరరావును కుటుంబ సభ్యులకు అప్పగించారు.

ఉల్లాసంగా..ఉత్సాహంగా..


కుర్చీలాట ఆడుతున్న మహిళలు

విశాఖ విద్య: ఎన్ఏడీ ఏరియా గౌరీ సేవా సంఘం ఆత్మీయ కలయిక, వనభోజనం కార్యక్రమాన్ని ఆదివారం సందడిగా నిర్వహించారు. మదనర్లోవ పార్కులో జరిగిన వేడుకకు ఎమ్మెలే గణబాబు, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్‌తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. గౌరీ సేవా సంఘం సభ్యులంతా కుటుంబ సమేతంగా వేడుకల్లో పాల్గొని రోజంతా ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు. గౌరీ మాతకు ప్రత్యేక పూజలు చేశారు. వివిధ ఆటలు, పాటల పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. సేవా సంఘం అధ్యక్షుడు కాళ్ల మోదినాయుడు ఆధ్వర్యంలో సంఘం సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.


వేడుకలో పాల్గొన్న మహిళలు

విచ్చల విడిగా మాంసం విక్రయాలు


చేపల మార్కెట్ వెనుక మాంసం విక్రయాలు

మల్కాపురం: రిపబ్లిక్ డే రోజు మద్యం,మాంసం అమ్మకాలు జరపరాదని నిబంధన ఉంది. కానీ కొంత మంది వ్యాపారులు నిబంధనను పక్కన పెట్టి దర్జాగా తమ వ్యాపారాలు సాగించారు.అయినా అధికారులు కన్నెత్తి చూడకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జీవీఎంసీ 60వ వార్డు గుల్లపాలెం మహాత్మాగాంధీ షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో చికెన్ దుకాణం నిర్వహించారు. చేపల మార్కెట్ వెనుక కొంత మంది మేక మాంసం అమ్మకాలు జరిపారు.

మిషన్ వాత్సల్య పోస్టులకు 55 దరఖాస్తులు

ఎంవీపీ కాలనీ : జిల్లా మహిళ, శిశు సంక్షేమం, సాధికారత శాఖ పరిధిలోని మిషన్ వాత్సల్య పథకంలో ఖాళీగా ఉన్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ పోస్టులకు 55 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇటీవల ఆ శాఖ కార్యాలయం ప్రొటెక్షన్ ఆఫీసర్, డాక్టర్ (పార్ట్‌టైం), ఆయా పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తూ ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 18వ తేదీతో దరఖాస్తు గడువు ముగియగా మూడు పోస్టులకు కలిపి 55 దరఖాస్తులు వచ్చినట్లు ఆ శాఖ పీడీ జయదేవి వెల్లడించారు. ప్రొటెక్షన్ ఆఫీసర్ పోస్టుకు 42 మంది, డాక్టర్ పోస్టుకు 2, ఆయా పోస్టుకు 11 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. అర్హతలు ఆధారంగా దరఖాస్తులను 1:10 నిష్పత్తిలో షార్ట్‌లిస్ట్ చేయనున్నామని, మరో వారంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

రాజ్యాంగానికి పాలకులు తూట్లు

అగనంపూడి: దేశంలోని అన్ని వర్గాలకు సమన్యాయం చేయడం కోసం రూపొందించిన రాజ్యాంగాన్ని ప్రభుత్వాలు పరిహాసం చేస్తున్నాయని విశాఖ ఉక్కు పరిరక్షణ కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, మార్పు దానయ్య ఆరోపించారు. సమన్యాయం కోసం బీఆర్ అంబేడ్కర్, బాబూ రాజేంద్రప్రసాద్ నాయకత్వంలో రాజ్యాంగా రచిస్తే వాటిని పెట్టుబడిదారులు, కార్పొరేట్లకు కొమ్ముకాస్తూ ప్రజల హక్కులను కాల రాస్తున్న కేంద్ర ప్రభుత్వం వైఖరి మారకపోతే ప్రజల్లో తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.